# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :120 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 05-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదు

సిద్దిపేట,రాజకీయాల్లో ప్రజా జీవితంలో ఏది శాశ్వతం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిషత్ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. 5 సంవత్సరాలు ఎంపిటిసి గా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చారని చెప్పారు. మళ్ళీ అందరూ ప్రజా ప్రతినిధులుగా రావాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశం మొత్తం స్థానిక సంస్థలకు సంబంధించిన హక్కులు, బాధ్యతలు హరింపబడ్డాయని తెలిపారు. పనుల కోసమో, నిధుల కోసమే గవర్నర్ ని కూడా కలిసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎందుకు ఇలా జరిగిందనే మననం చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో మనం పని చేసిన దానికి అది నిదర్శనంగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే మీకు గౌరవం దక్కేలా తన పని తీరు ఉంటుందని తెలిపారు. ఎండాకాలంలో ఎక్కడ నీటి సమస్య ఉండొద్దని మూడున్నర కోట్లు శాంక్షన్ అయ్యేలా చేశానని చెప్పారు.5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎంపీపీ,ఎంపీటీసీలకు అభినందనలని వారు మళ్ళీ రాజకీయంగా మరింతగా ఎదగాలని కోరుకుంటున్నానని చెప్పారు.

# నెల్లూరు జైలుకు జగన్.. చంద్రబాబుపై నిప్పులు!



అమరావతి,ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్లలో ఒక పోలింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలను పగులకొట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. అలాగే దీన్ని అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై పిన్నెల్లి అనుచరులు దాడి చేశారు. అలాగే ఒక మహిళను చంపుతానని పిన్నెల్లి బెదిరించారనే అభియోగాలు నమోదయ్యాయి.ఈ నేపథ్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు జైలులో ఉన్నారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అయ్యారు.ఈ సందర్భంగా జగన్ ఆయనకు భరోసా ఇచ్చినట్టు తెలిసింది. తామంతా అండగా ఉంటామని.. భయపడవద్దని పిన్నెల్లికి జగన్ హామీ ఇచ్చారు. పోలీసులు పెట్టిన తప్పుడు కేసులపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడదామని చెప్పినట్టు తెలిసింది.కాగా నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి జగన్ బయటకొచ్చాక సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. చంద్రబాబు పాపాలు శిశుపాలుడి పాపాల్లా పండుతాయన్నారు.టీడీపీకి ఓటు వేయలేదన్న కారణంతో వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో వైఎస్సార్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.కారంపూడి సీఐని పిన్నెల్లి కనీసం చూసిన దాఖలాలు లేవన్నారు. మే 14న ఘటన జరిగితే మే 23న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని తెలిపారు. నిజంగా సీఐపై దాడి జరిగి ఉంటే ఆ మరుసటి రోజు కేసు ఎందుకు పెట్టలేదని నిలదీశారు.చంద్రబాబు పాపాలకు లెక్క జమ చేసి ప్రజలు చంద్రబాబుకు గట్టిగా జవాబిచ్చే రోజులు తొందరలోనే ఉన్నాయని జగన్ తెలిపారు.బడులు ప్రారంభమైనా అమ్మ ఒడి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రాన్ని చంద్రబాబు రావణకాష్టంగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవన్నారు.ఇచ్చిన హామీలు పక్కనపెట్టి చంద్రబాబు విధ్వంసకర రాజకీయాలు చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. తమ పాలనలో కులం, మతం, ప్రాంతం చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం ఆస్తుల విధ్వంసం, దాడులతో ఏపీని రావణం కాష్టం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రజలకు మంచి చేసినా తమ పార్టీ ఓడిపోయిందని, చంద్రబాబు చేసిన మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని జగన్ అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు.ఎవరు తప్పు చేసినా తప్పు అని నాయకుడిగా చెప్పాల్సి ఉందన్నారు. అయితే దగ్గరుండి దాడులను ప్రోత్సహించడం అతి దుర్మార్గమన్నారు. దాడులను ఆపాలని తాము కోరడం లేదని.. హెచ్చరిస్తున్నానన్నారు. ఇదే మాదిరిగా దాడులు కొనసాగితే ఎవరూ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రియాక్షన్ అనేది కచ్చితంగా ఉంటుందని చంద్రబాబుకు చెబుతున్నానన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్‌పై టీజీపీఎస్సీ స్పష్టత

హైదరాబాద్: గ్రూప్-1 మెయిన్స్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రధాన పరీక్షకు 1:100 ప్రాతిపదికన ఎంపికచేయాలని ఉద్యోగార్థులు గతకొన్నిరోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో గ్రూప్-1 మెయిన్స్‌పై టీజీపీఎస్సీస్పష్టతనిచ్చింది. మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలోనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తేల్చిచెప్పింది. పరీక్షకు సిద్ధమవుతున్నది.కాగా, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు తమ పోరాటాలను ఉధృతం చేస్తున్నారు. రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు, నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 5న టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేలాది సంఖ్యలో పాల్గొనేందుకు సన్నాహాలు చేస్తున్నారు. డిమాండ్లు నెరవేర్చేందుకు గురువారం వరకు గడువు అని అల్టిమేటం జారీచేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే నిరుద్యోగుల ధర్నా తప్పదని హెచ్చరిస్తున్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి అమలు, గ్రూప్ 2, 3, డీఎస్సీలో పోస్టుల పెంపు వంటి డిమాండ్లపై ప్రభుత్వం దిగిరావాలని డిమాండ్ చేస్తున్నారు. 'హలో నిరుద్యోగి.. చలో టీజీపీఎస్సీ ముట్టడి'కి బీఆర్ఎస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి.గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ పోస్టులకు జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష




నిర్వహించింది. త్వరలోనే ఈ ఫలితాలు వెలువనున్నాయి. ఇక అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఇందులో మొత్తం 7 పేపర్లు ఉండనున్నాయి. ఇంగ్లిష్ క్వాలిఫయింగ్ పేపర్ కావడంతో పదో తరగతి స్టాండర్డ్‌లో నిర్వహించనున్నారు. ఈ మార్కులను మెయిన్స్ మొత్తం మార్కులలో కలుపరు.

గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్..

గ్రూప్-1 మెయిన్స్ లో ఆరు పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్ ను 3 గంటల వ్యవధిలో 150 మార్కులకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు.

# ప్రభుత్వ రికార్డుల దగ్ధంపై పవన్ కల్యాణ్ సీరియస్..



విజయవాడ: విజయవాడలోని కృష్ణా కరకట్టపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను దహనం చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయంపై అధికారులను ఆయన ఆరా తీశారు. దగ్ధమైన ఫైల్స్, రికార్డుల వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు.ప్రభుత్వ రికార్డుల దహనానికి బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయి? భద్రపరిచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏంటో వెల్లడించాలని సూచించారు. ఇక, కరకట్టపై దస్త్రాలను తగులబెట్టిన అంశంపై పూర్తిస్థాయి విచారణకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దస్త్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.విజయవాడలో ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసేందుకు యత్నించిన ఇద్దర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకర్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ చైర్మన్ సమీర్ శర్మ కారు డ్రైవర్ నాగరాజుగా పోలీసులు గుర్తించారు.మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను గుట్టుచప్పుడు కాకుండా ధ్వంసం చేసేందుకు డ్రైవర్ నాగరాజు ప్రయత్నించారు. రామారావు అనే యువకుడితో కలిసి కారులో యనమలకుదురు కట్ట వద్దకు వచ్చిన నాగరాజు.. బస్తాల్లో తీసుకొచ్చిన రికార్డులను తగులబెట్టాడు. ఇది గమనించిన స్థానికులు అనుమానంతో వారిని నిలదీశారు. దీంతో భయపడిపోయిన నాగరాజు, రామారావు అక్కడి నుంచి కారులో పరారయ్యారు. ఈ ఘటనలో మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన పలు పత్రాలు, హార్డ్ డిస్కులు, లెటర్ హెడ్స్, క్యాసెట్స్ దగ్ధమయ్యాయి.స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెనమలూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పీసీబీ మాజీ చైర్మన్ సమీర్ శర్మ ఆదేశాల మేరకే తాను పత్రాలు తగులబెట్టినట్లు నాగరాజు వెల్లడించినట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఫైల్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎందుకు తగులబెట్టారు? అనే దానిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

### టీమిండియా ప్లేయర్లకు ప్రధాని అల్పాహారం

న్యూఢిల్లీ,:విండీస్-అమెరికా సంయుక్త ఆతిథ్యంగా జరిగిన పొట్టి కప్‌ను సొంతం చేసుకున్న టీమ్ఇండియా గురువారం ఉదయం స్వదేశానికి చేరుకుంది. ఈసందర్భంగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. భారత జట్టు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయింది. ప్రధానితో కలిసి ఆటగాళ్లంతా అల్పాహారం చేశారు. ఈసందర్భంగా ప్రతీ క్రికెటర్‌ను మోదీ ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రధాని నివాసం నుంచి వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరారు. భారత క్రికెటర్లు నేరుగా ముంబయికి వెళ్తారు. సాయంత్రం 5 గంటలకు రోడ్‌షో, అనంతరం వాంఖడే వేదికగా సన్మానం జరగనుంది.ఫైనల్ రోజున మోదీ స్వయంగా ఫోన్ చేసి ప్లేయర్లతో మాట్లాడిన సంగతి తెలిసిందే. దాదాపు 11 ఏళ్ల తర్వాత టీమ్ఇండియా వరల్డ్ కప్ నెగ్గింది. చివరిగా ఎంఎస్ ధోనీ నాయకత్వంలో వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అలాగే రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను దక్కించుకోవడానికి 17 ఏళ్లు పట్టింది. 7 ఏళ్ళ తర్వాత టీ20 వరల్డ్ కప్ గెలవడంతో దేశంలో

# అంతరిక్ష యాత్రకు ముందు మణిపూర్ యాత్ర చేపట్టండి



న్యూఢిల్లీ,భారత్ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రలో ప్రధాని నరేంద్ర మోదీ అంతరిక్షానికి వెళతారని ఇస్రో చీఫ్ ఎస్.సోమ్‌నాథ్ ఆమోదించట్టు వచ్చిన వార్తలను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ప్రస్తావించారు. అంతరిక్షానికి వెళ్లే ముందు మన ప్రధాని మణిపూర్ వెళ్లాలని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. 2025లో చేపట్టే గగన్‌యాన్ మిషన్‌ను ప్రస్తావిస్తూ ఇస్రో చీఫ్ ఎస్. సోమ్‌నాథ్ వెల్లడించిన వివరాలను ఉటంకిస్తూ జైరాం రమేష్ ప్రధాని మోదీపై సోషల్ మీడియా పోస్ట్‌లలో విమర్శలు గుప్పించారు.కాగా, మే,2023 నుంచి రెండు వర్గాల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ భగ్గుమంటుండగా ఈ ఘటనలపై విపక్ష ఎంపీల నుంచి మోదీ సర్కార్ విమర్శలను ఎదుర్కొంది. మణిపూర్ అంశంపై ప్రధాని మాట్లాడాలని పార్లమెంట్‌లో కూడా విపక్షాలు పట్టుబడ్డాయి. ఇక మణిపూర్‌లో సాధారణ పరిస్థితి నెలకొనేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతున్నదని ప్రధాని మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడుతూ చెప్పారు.మణిపూర్ అల్లర్లకు సంబంధించి 11000 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, 500 మందికి పైగా అరెస్టు చేశారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని చెప్పారు. మణిపూర్‌లో శాంతి నెలకొనేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నాయని వివరించారు. ఇవాళ రాష్ట్రంలో స్కూళ్లు, కాలేజ్‌లు, కార్యాలయాలు, ఇతర సంస్థలు తెరుచుకున్నాయని తెలిపారు.

# సమయానికి రాకుంటే చర్యలే... ఉద్యోగులకు మంత్రి తుమ్మల వార్నింగ్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఉదయం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో చాలా మంది ఉద్యోగులు సమయానికి రాకపోవడంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయశాఖ మంత్రికి ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. నిర్ధేశిత సమయానికి కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజరవ్వటంతో అసహనం వ్యక్తం చేశారు. రేపటి నుండి అందరు ఉద్యోగులు సమయానికి హాజరవ్వలని ఆదేశాలు జారీ చేశారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కార్యాలయంలో ఉద్యోగుల హాజరుపై నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఇక నుంచి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని మంత్రి తుమ్మల హెచ్చరించారు. సమయ పాలన లేకుండా ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాగే జరిగితే ఉద్యోగులపై చర్యలు తప్పవని మండిపడ్డారు.అనంతరం ఆయన తన డిపార్ట్ మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ సి డి సి ద్వారా ప్రాంతీయ అవార్డుల పథకం కింద మంచి పనితీరు కనబర్చిన సహకార సంఘాలకు అవార్డుల ప్రదానం చేశారు. ఎంపికైన ప్రాథమిక సహకార సంఘానికి రూ. 25,000/- నగదు బహుమతి, సహకార మెరిట్‌కు ఎంపికైన ప్రాథమిక సహకార సంఘానికి రూ. 20,000/- నగదు బహుమతితో పాటు ప్రతి కేటగిరీ కింద సర్టిఫికెట్లు అందజేశారు.కాగా, నిన్న ఆర్ అండ్ బీ సెక్షన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆర్ అండ్ బీ విభాగంలో ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడంతో షాక్ తిన్నారు. ఇవాళ తుమ్మలకు ఇలాంటి వాతావరణం కనిపించడంతో అధికారులపై సీరియస్ అయ్యారు.

# ఇది ప్రతీకారపాలన.. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్



వరంగల్,ప్రజాపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రతీకార పాలన సాగిస్తోందని మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం బాలసముద్రం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకతను కూడగట్టుకుందన్నారు. హామీలు నెరవేర్చుకుంటే నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ వ్యాప్తంగా అవినీతికి పాల్పడుతూ, అసత్య ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.పార్టీ కార్యకలాపాల కోసం సర్వేనెంబర్ 1066 లో ఒక ఎకర భూమిని ప్రభుత్వం నుంచి బీఆర్ఎస్ రూ.4,84,000 కు కొనుగోలు చేస్తే, వాటిని రద్దు చేయాలని మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై తాము వివరణ కూడా ఇచ్చామన్నారు. హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ కార్యాలయానికి కూడా మున్సిపాలిటీ స్థలాన్ని కేటాయించిందని, ఆ పార్టీ వారు ఆంధ్ర బ్యాంకుకు కిరాయి ఇచ్చారని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఇటుక పెళ్ల కదిపినా గాంధీభవన్ కూలుతుందని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బోయినపల్లి మెయిన్ రోడ్ లో పది ఎకరాల భూమిని రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్ కు కేటాయించారని గుర్తు చేశారు.

# అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి... స్పీకర్ అయ్యన్నపాత్రుడు



కశింకోట,(అనకాపల్లి), జులై 4, స్వాతంత్రోద్యమానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఊపిరూదారని, అలాంటి మహోన్నత వ్యక్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. 127వ అల్లూరి జయంతిని నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్కులో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులు దేశాన్ని దోపిడీకి గురిచేస్తున్న సమయంలో మన్యం ప్రజలతో కలసి పోరాటం చేశారన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి అని చెప్పారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి బ్రిటీష్ పాలకులను గడగడలాడించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కలెక్టర్ కార్యాలయంలో

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, పరిపాలన అధికారి బి.రాజేశ్వరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన ఎంపీ డీకే అరుణ..

కొత్తూరు,జులై 4 : కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంపీ డీకే అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయితే మహబూబ్ నగర్ ఎంపీగా గెలిచి మొదటిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆమెకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముఖద్వారం అయిన తిమ్మాపూర్ గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డీకే అరుణకు పుష్పగుచ్ఛం అందజేసి పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించి

## సంపాదకీయం

శుక్రవారం 05-07-2024

# పడగొట్టిన ప్రజాస్వామ్యం ..తొడగొడుతోంది !

చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోదీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓంబిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు ఉన్నాయి...నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోదీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపికి కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ...ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజపేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్దతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడింది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోదీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఏ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోదీని అందలం ఎక్కించినందుకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జీఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదలయ్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నది ఉదాహరణ. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మాములు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోదీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగినందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జీడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోదీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోదీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోదీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోపిడీని కిక్కిరుమనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోపిడీలో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలు లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటిన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోదీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలు తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ–అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్ధాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదాలో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్ధాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

# పార్లమెంట్ ప్రతిష్ఠను దిజార్చరాదు !

న్యూఢిల్లీ,లోక్‌సభలో విపక్షాల బలం పెరగడంతో సమస్యలపై చర్చకు అవకాశం వచ్చింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై చర్చ చేయడానికి కార్యాచరణతో ముందుకు రావాలి. బలమైన విపక్షంగా కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వానికి వణుకు పుట్టించేలా పనిచేయాలి. అంతేగానీ హిందువులను నిందించడం లేదా, గోలచేయడం ద్వారా ప్రజల సమస్యలను ప్రస్తావించలేదు.పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లో పనితీరు ముఖ్యం. అయితే అందుకు భిన్నంగా విపక్ష నేతలు వ్యవహరిస్తూ..పార్లమెంట్‌ను అపహాస్యం చేస్తున్న తీరు గర్హనీయం. పద్దతులు, సంప్రదాయాలు కొనసాగించాల్సిన విపక్షం అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం కాక మరోటి కాదు. విపక్షనేత రాహుల్ హిందువులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు దారుణం. ఈ దేశం ఎంతగా గాయపడ్డదో..ఎంతగా చితికి పోయిందో చరిత్ర చదివి తెలుసు కోవాలి. ప్రధాని అన్నట్లుగా రాహుల్ నిజంగానే పిల్ల చేష్టలు చేస్తున్నారు. ఆయనకు హుందాతనం లేకుండా పోయింది. హిందువులను ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన తీరు దుర్మార్గం. హిందువుల ఉగ్రవాదులు అయితే ఈ దేశంలో దాడులు జరిగేవి కావు. ముస్లింలు, కుషాణులు, బ్రిటిషర్లు, ఫ్రెంచ్, డచ్చ్ వారు ఇక్కడకు వచ్చే ధైర్యం చేసేవారు కాదు. భారతీయులు శాంతికాముకులు కనుకనే వీరంతా దాదాపు 15,16 శతాబ్దాలు పాలించారు. ఇక్కడ ఆలయాలను ధ్వంసం చేసినా, మతమార్పిడులు చేసినా, మానభంగాలు చేసినా, ఆస్తులను ధ్వంసం చేసినా, నలందా లాంటి విశ్వవిద్యాలయాలను తగులబెట్టినా సహించారు. దేశాన్ని ముక్కలు చేసినా సహించారు. ఇవన్నీ చరిత్ర. కాల్పనికం కాదు. వీటిని రాహుల్ చదివి అర్థం చేసుకోవాలి. కుటుంబ పరంగా అందలం దక్కించుకున్న రాహుల్ భారతీయలు గురించి తెలుసుకోవాలి. పార్లమెంటులో ఏదేని అంశంపైనా చర్చకు ఓ పద్దతి, నిబంధనలు ఉంటాయి. వాటిని గుర్తించి చర్చ చేయించేలా, ప్రభుత్వాన్ని నిలదీయాలి. కానీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో చేపల మార్కెట్లో లాగా నినాదాలు చేయడం, అల్లరి చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ప్రధాని ప్రసంగం వినడం ఇష్టం లేకపోతే పార్లమెంటును వీడాలి. అంతేగానీ గోలచేయడం దారుణం.చివరకు పెద్దల సభలో కూడా గోలచేసిన తీరు క్షంతవ్యం కాదు. లోక్‌సభలో గంటల పాటు గోల చేస్తున్నా..వారిని రాహుల్ వారించక పోవడం రాహుల్ పిల్లచేష్టలకు పరాకాష్టగా చూడాలి. ప్రధాని, మంత్రుల, విపక్ష సభ్యులు అంతా కూడా పార్లమెంటులో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్యలను పరిష్కరించకున్నా ఫర్వాలేదు. కానీ వాటిపై చర్చకు ఆస్కారం ఇవ్వాలి. దేశంలో ఉన్న సమస్యలు కనీసం ప్రజలకైనా తెలియాలి. ప్రజలు ఏయే సమస్యలు ఎలా ఎదుర్కొంటున్నారో పార్లమెంటులో చర్చ ద్వారా దేశ ప్రజలు గుర్తించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ అనేకం జరుగుతన్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ఇవన్నీ ప్రస్తావించాల్సి ఉండేది. నీట్‌పైనా ప్రస్తావించారు. వీటికి ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో నిలదీసే అవకాశం కూడా ఉంది. కానీ విపక్షం అలా చేయకుండా గోలతో పార్లమెంటును మార్కెట్‌కన్నా అధ్వాన్నంగా చేశారు. స్కూళ్లో పిల్లలు అల్లరి చేస్తే టీచర్లు దండస్తారు. ఇక్కడ వీరిని ఎవరు దండించాలి.



ఇలాంటి వారు పార్లమెంట్ సభ్యులుగా అర్హులా అన్నది తేల్చాలి. ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోక పోవడంపై మార్పు కానరావడం లేదు. పార్లమెంట్ అంటే మోడీ లేదా విపక్ష పార్టీలకో సంధించిన వ్యవహారం కాదు. ఇది దేశ ప్రజల ఆస్తి. వీరు సమస్యలను చర్చించి పరిష్కరించాలని ప్రజలు ఎన్నుకుని పంపారు. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. వాటిపైన చర్చచేయాలి. ఎవరు బాధ్యులో ఎవరు బాధ్యులు కాదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఐటి,ఇడి దాడుల పైనా చర్చించాలి. అక్రమా లను నిలదీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే రాష్ట్రాలకు నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బులపైనా జవాబుదారీ తనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో సిఎంలు ప్రకటించాలి. నిధులపై చర్చ చేయాలి. ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగితే వాటిపైనా చర్చించాలి. ప్రజలను మోసం చేస్తూ ఎంతకాలం ఇలా పరస్పర విమర్శలు చేసుకోవడం తగదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. ఎంపిలు కూడా చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. ప్రధాని మోడీ తన ప్రసంగంలో అనేకానేక అంశాలను ప్రస్తావించారు. అందులో సత్యాలు, అర్ధసత్యాలు కూడా ఉన్నాయి. సమస్యలపై చర్చ ద్వారా వీటిని ఎండగట్టవచ్చు. బడ్జెట్ సమావేశాలు ముమ్మందు రాబోతున్నాయి. ఈ సమయంలో కూడా చర్చ చేయవచ్చు. అలాగే ఆర్థికరంగాన్ని దివాళా తీయిస్తున్నా నగదు బదిలీ పథకాల ను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, నీట్ అవినీతి వంటివన్నీ చర్చకు అర్హమైన అంశాలే. అయితే వీటిపై చర్చ సాగాలి. ఎలాచేస్తే చర్చకు వస్తుందో పార్లమెంట్ సభ్యులు తెలుసుకోవాలి. గోల చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. రాజకీయ లబ్ది నెరవేరదు కూడా. అందువల్ల బలమైన విపక్షం బలహీనమైన పనులు చేయరాదు. గోలచేయడ మానుకోవాలి. పార్లమెంటును సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు.

# తీర్మానాలతో ప్రత్యేకహోదా అసాధ్యం

న్యూఢిల్లీ, ఏపీ అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలో ఆలోచించి ముందుకు వెళ్తామని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యం వల్ల పోలవరం సమస్యల్లో ఉంది. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని శ్రీనివాసవర్మ తెలిపారు. దిల్లీలో రాష్ట్ర ఎన్డీయే ఎంపీలతో సీఎం చంద్రబాబు సమావేశమవుతారని చెప్పారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ కార్యాలయంలో 'అమ్మ' పేరుతో మొక్క నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై కేంద్రమంత్రి స్పందించారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే కూటమి ప్రభుత్వం ఉంది. ప్రత్యేక హోదా.. తీర్మానాలు చేస్తే ఇచ్చే అంశం కాదు. అలా అయితే దేశంలోని అన్ని రాష్ట్రాలూ చేస్తాయి. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై నేను చెప్పలేను. దీనిపై ప్రధాని నిర్ణయం తీసుకోవాలి. బిహార్‌కు కూడా ఇదే వర్తిస్తుంది. 'హోదా' ఎందుకు ఇవ్వడం లేదో గతంలో స్పష్టంగా చెప్పారు. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ప్రత్యేక హోదా స్థానంలో ప్యాకేజీ ఇచ్చారు. ఆ నిధుల ద్వారా రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటంతో ప్రత్యేక హోదాపై రాష్ట్ర ప్రజల్లో ఆశలు మళ్లీ చిగురించాయి. కూటమిలో కీలక పాత్ర ఉండటంతో ఎలాగైనా ప్రత్యేక హోదాకు ఒప్పించాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు ఒత్తిళ్లు మొదలయ్యాయి. కానీ ఇలాంటి తరుణంలో ప్రత్యేక హోదా అనేది ముగిసిపోయిన అంశమే అని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మరోసారి పునరుద్ఘాటించారు.కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యపడదని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. బిహార్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానంపై కూడా ఆయన స్పందించారు. ప్రత్యేక హోదా ఇవ్వడమనేది తీర్మానాలు చేసి నిర్ణయించే అంశం కాదని తెలిపారు. ప్యాకేజీ నిధుల ద్వారా ఏపీ అభివృద్ధికి కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని.. దాని నిర్మాణానికి కేంద్రం సహకారం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలా? లేదంటే కేంద్రం బాధ్యత తీసుకోవాలా? అనేది కేంద్ర జలవనరుల శాఖ నిర్ణయిస్తుందని చెప్పారు. ఏపీలో శాంతి భద్రతలు కొలిక్కి రావడానికి మరో రెండు మూడు నెలల సమయం పట్టవచ్చని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. గత పరిస్థితుల కారణంగానే ఈ దాడులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు.

# భోలే బాబా బ్యాక్ గ్రౌండ్...

న్యూఢిల్లీ,ఇటీవల కాలంలో తొక్కిసలాట చోటు చేసుకొని భారీగా మరణాలు చోటు చేసుకున్న ఉదంతం ఇదే. దేశ వ్యాప్తంగా షాకింగ్ గా మారిన ఈ దుర్ఘటనలో అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. ఈ ఘోర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు విపక్ష నేత రాహుల్ గాంధీ తదితర ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేసిన ఉదంతం నేపథ్యంలో ఎవరీ భోలే బాబా అన్నది ప్రశ్నగా మారింది. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లోని సికంద్రరావు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ మహావిషాదానికి కారణం.. నిర్వాహకుల నిర్వాహణ లోపంగా చెప్పాలి. అయితే.. ఈ అధ్యాత్మిక కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరవుతారన్న సమాచారాన్నినిఘా వర్గాలు ఎందుకు గుర్తించలేదు? అందుకు తగ్గట్లు చర్యలు ఎందుకు తీసుకోలేదన్నది మరో ప్రశ్న.కడపటి వార్తల ప్రకారం తొక్కిసలాటలో 116 మంది ప్రాణాలు కోల్పోతే.. మరో 150 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మరణాలు మరిన్ని నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నారు. తీవ్ర గాయాలతో పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరణించిన వారిలో 108 మంది మహిళలు.. ఏడుగురు చిన్నారులు ఉన్నారు. గాయపడిన వారికి సకాలంలో చికిత్స అందేలా చూడాలని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేయటంతో పాటు.. తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని సందర్శిస్తుండటం తెలిసిందే. మరణించిన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారాన్ని ప్రకటించాయి.స్థానిక గురువు భోలే బాబా నారాయణ్ సాకర్ హరి గౌరవార్థం ప్రతి ఏటా పుల్రాయ్ గ్రామంలో శివారాధన జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రతి ఏటా జరిగే ఈ కార్యక్రమానికి దాదాపు 20వేల మంది హాజరవుతారు. ఇంత భారీగా భక్తులు వస్తున్నప్పుడు.. సంబంధిత ప్రభుత్వ శాఖలు ఏం చేస్తున్నట్లు? అన్నది ప్రశ్న. దీనికి సమాధానం వెతికితే.. కార్యక్రమం జరిగిన టెంట్ లోపల నిర్వాహకులు తమ సొంత ఏర్పాట్లు చేస్తే.. టెంట్ బయట స్థానిక పోలీసుల భద్రత కల్పించారు.దాదాపు గంటన్నర పాటు సాగిన ఆధ్యాత్మిక బోధ అనంతరం తొక్కిసలాట చోటు చేసుకుంది. దీనికి ప్రధాన కారణం.. నిర్వాహకుల అతి మాత్రమేనని చెప్పాలి. తమ గురువు భోలే బాబా నారాయణ్ సాకర్ హరి కారు బయలుదేరే వరకు భక్తులు వెళ్లకుండా అట్టి పెట్టారు. అదే సమయంలో కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో భక్తులు తిరిగి వెళ్లేందుకు ఒక్కసారిగా బయలుదేరారు. వీరిని ముందుకు కదలకుండా ఆపటం.. ఒత్తిడి ఎక్కువై.. వెనుకున్న భక్తులు ముందుకు తోయటం.. ఆ గందరగోళంలో ఒకరి మీద ఒకరు పడటం.. అది కాస్తా తీవ్ర తొక్కిసలాటకు కారణమై వందకు పైగా ప్రాణాలు పోయిన దుస్థితి. దీనికి తోడు వాహనం దగ్గరకు వెళుతున్న బాబా ఆశీస్సులకు ప్రయత్నం చేయటం.. ఆయన అడుగు వేసిన చోటి మట్టిని సేకరించాలన్న తపన తొక్కిసలాటకు కారణంగా చెబుతున్నారు.ఇంతకీ ఈ భోలే బాబా ఎవరు? అతడి బ్యాక్ గ్రౌండ్ ఏంటి? పూర్వ రంగంలో అతడేం చేశాడు? లాంటి అంశాల్లోకి వెళితే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తాయి. భోలే బాబా అలియాస్ అకా నారాయణ్ సాకర్ హరి ఉరఫ్ నారాయణ్ హరి యూపీలోని ఎటా జిల్లాలోని బహదూర్ నగరి గ్రామంలో పుట్టారు. అక్కడే చదువుకున్న అతను కాలేజీ చదవులు పూర్తి చేసిన తర్వాత ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేశాడు.బాల్యంలో తండ్రితో కలిసి వ్యవసాయం చేసేవాడు. పాతికేళ్ల క్రితం ఉద్యోగం వదిలేసిన అతను ఆధ్యాత్మిక బాట పట్టినట్లుగా ప్రచారం చ్నేసకున్నాడు. తనకు గురువు అంటూ ఎవరూ లేరని చెప్పే ఇతడు.. సమాజహితం కోసమే తానీ మార్గాన్ని ఎంచుకున్నట్లుగా చెబుతాడు. భోలే బాబాకు వివిధ రాష్ట్రాల్లో బోలెడంతమంది భక్తులు ఉన్నారు.వారు నిర్వహించే కార్యక్రమాలకు భారీగా వాలంటీర్లు పాల్గొంటారు.ఆయన మీద నమ్మకం ఎంత? అన్న దానికి కొవిడ్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న రోజుల్లోనూ అతడు నిర్వహించే కార్యక్రమాలకు భారీగా భక్తులు హాజరయ్యేవారు. దీనిపై అప్పట్లో ఆందోళన వ్యక్తమయ్యేది. జాబ్ వదిలేసిన తర్వాత ఆధ్యాత్మిక మార్గం వైపు వెళ్లారు. తాజా తొక్కిసలాట అనంతరం బాబా కనిపించకుండా పోయారు. దాదాపు 80 వేల మంది భక్తులు హాజరవుతారన్న అంచనా ఉన్నప్పటికీ.. అంతకు మించి భక్తులు హాజరు కావటం.. దీనికి తగిన సదుపాయాలు కల్పించకపోవటం ఈ ఘోరానికి కారణంగా చెప్పక తప్పదు.

# ఇండియాలో పురుషులకు ప్రవేశం లేని ఆరు ఆలయాలు ఇవే..!



న్యూఢిల్లీ,ఆలయం.. అంటేనే ఒక ఆధ్యాత్మిక వాతావరణానికి నిదర్శనం. ఆలయంలోకి అడుగుపెట్టగానే మన మనసులో ఏదో తెలియని ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతాం. మనసంతా ప్రశాంతంగా ఉంటుంది. మరి అంత గొప్ప ఆలయాల్లోకి ఆడ, మగ అనే బేధం లేకుండా అందరూ ప్రవేశిస్తుంటారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తుంటారు. లింగ బేధం లేకుండా అందరూ పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటుంటారు. కానీ ఈ ఆరు ఆలయాల్లో మాత్రం పురుషులకు ప్రవేశం లేదు. మరి ఆ ఆలయాలు ఎక్కడో లేవు.. మన ఇండియాలోనే ఉన్నాయి. పురుషులకు ప్రవేశం లేని ఆ ఆరు ఆలయాల గురించి తెలుసుకుందాం..

### అట్టుకల్ భగవతి ఆలయం

అట్టుకల్ భగవతి ఆలయం కేరళ రాజధాని తిరువనంతపురంలో ఉంది. ఈ ఆలయం పొంగళ పండుగకి ఎంతో ప్రసిద్ధి. ఈ పండుగ సమయంలో ఆలయానికి లక్షలాది మంది మహిళా భక్తులు తరలివస్తారు. అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. అమ్మవారిని పూజించడం వల్ల సమృద్ధి, శ్రేయస్సు లాభిస్తాయని భక్తుల విశ్వాసం. ఈ పండుగ సందర్భంగా ఆలయం ప్రాంగణంలోకి పురుషులని అనుమతించరు. ఈ పవిత్రమైన ఆచారంలో స్త్రీలు మాత్రమే పాల్గొంటారు.

### చక్కులతుకవు దేవాలయం

చక్కులతుకవు ఆలయం కూడా కేరళలోనే ఉంది. ఈ ఆలయంలో దుర్గాదేవి కొలువై ఉంది. ఇక్కడ నారీ పూజ ప్రత్యేక కార్యక్రమం. అంటే స్త్రీలని పూజించడమని అర్థం. వార్షిక నారీ పూజ ఉత్సవం సందర్భంగా ఆలయంలోకి పురుషులకు ప్రవేశం ఉండదు. భారత్ నలుమూలల నుంచి మహిళలు ఇక్కడికి వస్తారు. ఇక్కడ పూజ చేస్తే అదృష్టం, ఆరోగ్యం లాభిస్తాయని నమ్ముతారు.

### కామాఖ్య ఆలయం

భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ శక్తి పీఠాలలో ఒకటి కామాఖ్య ఆలయం. శివుడు భార్య సతీదేవి శరీరాన్ని విష్ణు సుదర్శన్ చక్రంతో ఖండించినప్పుడు ఆమె యోని భాగం ఇక్కడ పడిందని చెబుతారు. అసోంలోని గౌహతిలో నీలాచల్ కొండపై ఈ లయం ఉంది. రుతుక్రమంలో ఉన్న మహిళలు కూడా ఈ ఆలయానికి రావచ్చు. ప్రతి సంవత్సరం అంబుబాచి మేళా సమయంలో ఆలయం మూడు రోజుల పాటు మూసేసి ఉంచుతారు. ఆ సమయంలో పురుషులు ప్రవేశించడానికి అనుమతించరు.

### కుమారి అమ్మన్ ఆలయం

కుమారి అమ్మన్ ఆలయం తమిళనాడులోని కన్యాకుమారిలో ఉంది. ఈ ఆలయం ప్రత్యేకత ఏంటంటే.. పార్వతీ దేవి అవతారమైన కన్యాకుమారి దేవత ఇక్కడ కొలువై ఉంది. ఈ ఆలయ గర్భ గుడిలోకి పెళ్లైన పురుషులను అనుమతించరు. మహిళలు మాత్రమే ఇక్కడ అమ్మవారిని పూజిస్తారు. ఆలయ ద్వారం వరకు మాత్రం సన్యాసులు వచ్చి దర్శించుకోవచ్చు. వివాహిత పురుషులు ఆలయం సాంప్రదాయాలు పాటిస్తూ దూరంగా ఉండి పూజ చేసుకోవచ్చు.

### బ్రహ్మ దేవాలయం

బ్రహ్మ దేవాలయం రాజస్థాన్‌లోని పుష్కర్‌లో కొలువై ఉంది. వివాహిత పురుషులకు ఈ ఆలయంలోకి ప్రవేశం లేదు. బ్రహ్మ దేవుడికి ఉన్న ఏకైక దేవాలయం ఇదే. బ్రహ్మ దేవుడు చేస్తున్న యజ్ఞానికి ఆయన సతీమణి సరస్వతీ దేవి ఆలస్యంగా వస్తుంది. దీంతో యజ్ఞం పూర్తి చేయడం కోసం బ్రహ్మ గాయత్రిని వివాహం చేసుకుంటాడు. దీంతో సరస్వతీ దేవి కోపంతో పెళ్ళైన పురుషులకి ఇక్కడ ప్రవేశం లేదని శపించినట్టు పురాణ కథ ఉంది. వివాహిత పురుషులు గర్భగుడిలోకి వస్తే వారి వైవాహిక జీవితం ఇబ్బందుల్లో పడుతుందని నమ్ముతారు.

### సంతోషి మాత ఆలయం

రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ నగరంలో ఉన్న సంతోషి మాత ఆలయంలో పురుషులని లోపలికి అనుమతించరు. ఇది సంతోషి దేవికి అంకితం చేయబడిన గుడి. భక్తుల జీవితాల్లో సంతృప్తి కలిగిస్తుందని నమ్ముతారు. అందుకే శుక్రవారాలు సంతోషిమాత రోజులని పిలుస్తారు. పురాణాల ప్రకారం శుక్రవారం రోజున ఈ ఆలయ శక్తి పెరుగుతుందని అంటారు. ఆనందం, శాంతిని కోరుకుంటూ సుదూర ప్రాంతాల నుంచి స్త్రీలు ఇక్కడికి వస్తారు. పురుషులని గర్భగుడిలోకి అనుమతించరు.

# ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక లాంచనమే

అమరావతి,టీడీపీ, జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మంగళవారం దాఖలు చేసిన సి.రామచంద్రయ్య, పి.హరిప్రసాద్ మినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు తేలింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఇప్పటివరకూ రెండు నామినేషన్లు మాత్రమే దాఖలు అయ్యాయి.

స్కూృటినీ ప్రక్రియ పూర్తి చేసిన ఈసీ వాటిని ఆమోదించింది. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 5వ తేదీ తుది గడువుగా ప్రకటించింది. టీడీపీ తరఫున సి.రామచంద్రయ్య, జనసేన తరఫున పి.హరిప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. మంగళవారం నామినేషన్లు వేసే సమయంలో రామచంద్రయ్యతోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్, ఎన్ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. అలాగే హరిప్రసాద్‌తోపాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. అయితే వైసీపీ అరాచకాలు భరించలేకనే ఎమ్మెల్సీ పదవీ కాలం ఇంకా మూడేళ్లు ఉన్నప్పటికీ రాజీనామా చేసినట్లు రామచంద్రయ్య తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీకి మంచి చేస్తారనే ఉద్దేశంతోనే పార్టీలో చేరానని, చేరిన వెంటనే ఎమ్మెల్యే పదవికి పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. గతంలో పాత్రికేయుడిగా పనిచేసిన తనకు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి హరిప్రసాద్ అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధిగా ఇప్పుడు అవకాశం దక్కనుందని, శాసనమండలిలోకి అడుగుపెట్టి జీవితాన్ని ప్రజలకు అంకితం చేస్తానని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ఎన్డీయే ప్రభుత్వంలో తాము భాగం కాబోతున్నందుకు సంతోషంగా ఉందని హరిప్రసాద్ తెలిపారు.

# తిరుమలకు బయలుదేరిన అమరావతి రైతులు

గుంటూరు,తిరుమల శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు రాజధాని అమరావతి ప్రాంత రైతులు బయల్దేరారు. రాజధాని ఉద్యమం విజయం సాధించడం, అమరావతి రూపశిల్పి చంద్రబాబు సీఎం కావడంతో మొక్కులు చెల్లించాలని నిర్ణయించుకున్నారు. రైతులు, మహిళలు పెద్ద ఎత్తున బస్సుల్లో బయల్దేరి తిరుమలకు వెళ్లారు.

# భారత క్రికెట్‌లో ఇక కొత్త రక్తం

న్యూఢిల్లీ,భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం పటిష్టంగా ఉంది. మహిళా జట్టు సహితం పటిష్టంగా ఉండడం విశేషం. యువ క్రికెటర్ల రాకతో ఇప్పుడు బలమైన జట్టుగా ప్రపంచంలో నిలిచింది. ఇటీవలి టీ ట్వంటీ వరల్డ్ కప్ గెలవడంతో ఇది నిరూపితం అయ్యింది. ఇప్పుడు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, కోహ్లీలు తప్పుకోనుండడంతో కొత్తవారికి మంచి అవకాశం వచ్చే ఛాన్ వచ్చింది. ధోనీ కూడా ఇప్పటికే తప్పుకున్నారు. ఈ ముగ్గురు దిగ్గజాల స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్త కుర్రాల్లు పోరాటపటిమను కనబర్చాలి. గతేడాది ప్రపంచ కప్ అందినట్టే అంది అందకుండా పోయింది. ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో చిత్తుకాక తప్పలేదు. అద్భుతమైన ఆటతీరు, ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం చేజారిపోకూడదన్న కసి, తీవ్రమైన ఒత్తిళ్లలోసైతం చక్కటి మనోనిబ్బరాన్ని ప్రదర్శించగల ఆటగాళ్ల పరిణతి భారత్‌ను రెండోసారి పొట్టి క్రికెట్‌లో జగజ్జేతగా నిలిపాయి. టి-20 ప్రపంచకప్‌లో భారత్ చిరస్మరణీయమైన విజయం సాధించింది. ఏడు నెలల క్రితం వన్డే ప్రపంచకప్‌లో వరుస విజయాలతో ఫైనల్‌కు చేరుకుని, కంగారూల చేతిలో పరాజయం పాలైన బాధ నుంచి కోలుకుని, ఈ టోర్నీలో టీమిండియా అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించింది. భారత జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్‌కోహ్లీ, రవీంద్ర జడేజా టి-20 నుంచి నిష్క్రమణకు ఇదే మంచి తరుణంగా భావించి రిటైర్మెంట్ ప్రకటించారు. సాధారణ, అద్భుత విజయాలెన్నో సాధించినా? విశ్వవిజేతగా నిలవడం ఎప్పుడూ ప్రత్యేకమే. 1983లో కపిల్‌దేవ్ నేతృత్వంలో వన్డే ప్రపంచకప్, మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలో 2007లో టి-20లలో, 2011లో వన్డేల్లోనూ ప్రపంచ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది. 2013లో ఇంగ్లండ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీతో ఆ కొరత కూడా తీరింది. 37 ఏళ్ల వయసులో అత్యధిక వయసున్న కెప్టెన్‌గా టి-20 ట్రోఫీని సాధించిన రోహిత్ శర్మ భారత్‌కు ప్రపంచ కప్ అందించిన మేటి కెప్టెన్లు కపిల్, ధోనీ సరసన చేరాడు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ మంచి ఫామ్‌లో ఉన్నా.. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భంగపాటుకు గురైంది. కెప్టెన్‌గానే కాకుండా, ఆటగాడిగానూ రోహిత్ శర్మ జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించాడు. అద్భుత ఆటగాడు విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుస మ్యాచ్‌ల్లో విఫలమైనా, కీలకమైన మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచాడు. 76 పరుగులు చేసి భారత్ విజయానికి గట్టి పునాది వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుని తన 14 ఏళ్ల టి-20 కెరీర్‌కు తుది వీడ్కోలు పలికాడు. ఘోర రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన రిషబ్ పంత్ మునుపటి స్థాయిలో బ్యాటింగ్‌లో, కీపింగ్‌లో తన సత్తా చాటాడు. జస్ప్రీత్ బూమ్రా ఫైనల్లోనూ ప్రత్యర్థులను తన బంతులతో బెంబేలెత్తించాడు. బౌండరీ దాటుతున్న బంతిని చేజిక్కించుకుని ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ క్యాచ్ ఆటను మలుపు తిప్పింది. అద్భుత ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల వెలితిని యువ ఆటగాళు భర్తీ చేసి మరిన్ని విజయాలను చేకూర్చడానికి ఇదే మంచి అవకాశం. ఈ ఇద్దరు తప్పుకోవడంతో కొత్త రక్తం ఎక్కించడానికి అవకాశం వచ్చింది. ఇదో సవాల్‌గా భారత్ క్రికెట్ మరింత బలంగా తయారు కావాల్సి ఉంది.

# ఉప్పాడ తీరం కోతలపై అధ్యయనం


కాకినాడ,ఉప్పాడ తీరం భారీగా కోతకు గురవుతోంది. గత ఏడాదిన్నర కాలంగా ఏకంగా ఎకరం మేర భూభాగం సముద్రంలో కలిసిపోయింది. తీరం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ కోతను ఆపేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ ఇప్పటికే చెప్పారు. చెన్నై నుంచి వచ్చే నిపుణుల బృందం ఉప్పాడ తీరాన్ని పరిశీలించి దాన్ని రక్షణకు అవసరమైన చర్యలు సూచిస్తుందని, తదనుగుణంగా తీర సంరక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడో రోజు కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. వాకతిప్ప ఫిషింగ్ హార్బర్, సూరప్ప తాగునీటి చెరువుతో పాటు ఉప్పాడలో కోతకు గురైన తీరప్రాంతాన్ని పవన్ బుధవారం పరిశీలించారు. తీర ప్రాంతం కోతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ఆయన చర్చించారు. అంతకు ముందు స్థానిక నేతలు, జనసేన కార్యకర్తలు డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం పలికారు. పలువురు ఆయన వాహనంపై పూలు చల్లి అభిమానం చాటారు. ఉప్పాడ తీరంలో ఏడాదిన్నర కాలంగా ఎకరం భూభాగం సముద్రపు కోతలో కలిసిపోయిందని. ఇలా ధ్వంసం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేరళలో అధ్యయనం చేసిన తర్వాత కోనసీమలో కొబ్బరి ఉత్పత్తులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సాయంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సైన్సు అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే నన్నయ్య యూనివర్సిటీలో ఉన్న రీసెర్చ్ స్కాలర్లను తీసుకెళ్లి ఉప్పాడ తీర సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తామని చెప్పారు. కేంద్రం ఇస్తున్న జలజీవన్ మిషన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరందిస్తామని చెప్పారు. జనావాసాల్లో ఉన్న తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పు గోదా వరి జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్ల ఇసుక వ్యాపారం జరిగిందని ఐదేళ్లలో రూ. 5 వేల కోట్ల రాబడి వచ్చినా జగన్ ప్రభుత్వం మాత్రం పంచాయతీల నిధులకు గండి కొట్టిందన్నారు. గనుల సీనరేజీ నిధులు సైతం ఇవ్వ కుండా దారి మళ్లించారని వీటన్నింటిపై అధికారులను నివేదిక కోరినట్టు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెప్పారు. తమ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వుకుని పంచాయతీలకు చిల్లిగవ్వ కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పరిస్థితిని మార్చి ఉమ్మడి జిల్లాలో అన్ని పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా చేస్తామన్నారు. కాకినాడకు అతి సమీపంలో ఉన్న కోరంగి మడ అడవులను గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో ధ్వంసం చేసిందని, వేల టన్నుల కంకరతో మడ భూములను చదునుచేసిందని, దీనివల్ల మడ అడవుల్లో ఉండే జీవరాశులు మనుగడ కోల్పోయే ప్రమాదం వాటిల్లిందన్నారు. తిరిగి మడ అడవుల అభివృద్ధికి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. కోరంగిలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను సంరక్షిస్తామని, అక్కడున్న జీవులను కాపాడేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పవన్ కల్యాణ్ మూడవ రోజు పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం జరిగింది. ఉప్పాడలో కోతకు గురవుతున్న సముద్ర తీరాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న కాన్వాయ్ ఒకచోట అకస్మాత్తుగా ఆగింది. అనూహ్యంగా పవన్ కల్యాణ్ కూడా కిందకు దిగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆసక్తికరమైన ఈ ఘటనకు ఒక చిన్నోడు కారణమయ్యాడు. అటుగా పవన్ కల్యాణ్ కాన్వాయ్ వెళ్తుండగా.. తన ఇంటి ముందు నిలుచొని ఆ బాలుడు ఊత్సాహంతో జనసేన జెండాను ఊపుతూ కనిపించాడు. బుడ్డోడిని గమనించిన డిప్యూటీ సీఎం వెంటనే కాన్వాయ్‌ని ఆపించారు. కారు దిగి బాలుడిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని కాసేపు ముచ్చటించారు. స్థానికులు ఈ దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు. దీంతో స్థానికులు అందరూ ఆశ్చర్యపోయారు. పవన్ చాలా సింప్లిసిటీని ప్రదర్శించారని, చాలా ఆశ్చర్యంగా ఆనందంగా ఉందని చెబుతున్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# జగన్ ఓడిపోవడానికి ఇప్పటికి కారణం దొరికింది!



అమరావతి,వైఎస్సార్ మరణాంతరం జగన్ వైపు కాంగ్రెస్ వైపు ఉన్న అభిమానులు అందరూ టర్న్ అయ్యారు. జగన్ పావురాల గుట్ట మీద ఇచ్చిన స్పీచ్ తో వారు అలా ఆయన వైపుగా మళ్లారు. ఆనాడు ఏపీలో ఉన్న యువత కూడా జగన్ లో కొత్త నాయకుడిని చూసి ఆయనకు మద్దతుగా నిలిచారు. అలా తనకు దక్కిన అనూహ్య మద్దతుని చూసి జగన్ జనంలో ఉండాలని అపుడే డిసైడ్ అయ్యారు. తన తండ్రి మరణం తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను ఓదార్చాలని ఆయనకు అపుడే ఆలోచన వచ్చింది. అలా జగన్ జనంలోకి వెళ్తే విపరీతమైన స్పందన లభించింది. దాంతో కాంగ్రెస్ హై కమాండ్ ఈ రెస్పాన్స్ చూసి ఒక విధంగా బెంబేలెత్తింది. దాంతో జగన్ తో పాటు ఆయన కుటుంబాన్ని పిలిపించి ఓదార్పు యాత్ర చేయవద్దు అందరినీ ఒకే దగ్గరకు పిలిచి ఓదార్పు యాత్ర చేయండి అని సూచించింది. ఇక జగన్ దానికి అంగీకరించకుండా కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పెడితే అధికార కాంగ్రెస్ లో ఉన్న వారిలో పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఆయన వెంట నడిచారు. అలా ఉప ఎన్నికలు వస్తే అందులో 16 మంది గెలిచారు. ఇక లాభం లేదని కాంగ్రెస్ జగన్ మీద సీబీఐ ఈడీ కేసులు పెట్టిస్తే ఆయన పదహారు నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఆ సమయంలో జగన్ చెల్లెలు షర్మిల ఏపీలో మరో ప్రజా ప్రస్థానం పేరుతో తిరిగి పార్టీని నిలబెట్టారు. ఏ అమ్మాయి కూడా తిరగనంతగా ఆమె తిరిగి ఏపీలో పాదయాత్ర చేశారు. ఆ తరువాత 2014లో జగన్ కి బెయిల్ రావడం సానుభూతి ఎమోషన్స్ అన్నీ ఒక్కసారిగా పనిచేయడంతో 67 ఎమ్మెల్యేలను గెలిపించుకుని జగన్ ఏపీలో బలమైన నాయకుడిగా ఎదిగారు. ఆ ఎన్నికల్లో కేవలం ఒక శాతమే వైసీపీకి టీడీపీకి మధ్య తేడా. అయినా ఆ ఒక్క శాతం టీడీపీకి అదనంగా 40 సీట్లను ఇచ్చింది. ఇక వైసీపీని లేకుండా చేయాలని 23 మంది ఎమ్మెల్యేలను టీడీపీ అధికారంలో ఉండగా తన వైపు కలుపుకుంది. అందులో నలుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చింది. అలా జగన్ పార్టీని క్లోజ్ చేయాలన్న ఆలోచనతో పనిచేసింది. అలా టీడీపీ దుర్బుద్ధితో చేసిన పనితో జగన్ ఆగ్రహం చెంది అసెంబ్లీలోనే ఒక సవాల్ విసిరి మరీ జనంలోకి వచ్చారు. ఇక మీదట తాను అసెంబ్లీకి రాను అని ప్రజల వద్దకే వెళ్తాను అని ఆయన శపథమే చేశారు. అలా సుదీర్ఘంగా రెండు ఏళ్ల పాటు పాదయాత్ర చేసి జగన్ జనంతోనే మమేకం అయ్యారు. అలా పార్టీని పటిష్టం చేసుకుంటూ క్యాడర్ ని బిల్డ్ చేసుకుంటూ సోషల్ మీడియాలో సైతం స్ట్రాంగ్ గా నిలబడడంతో 2019 ఎన్నికల్లో 50 శాతం ఓటు షేర్ తో 151 సీట్లు వైసీపీకి దక్కాయి. అంటే 2009 నుంచి 2019 మధ్య పదేళ్ల పాటు జగన్ కానీ విజయమ్మ కానీ షర్మిల కానీ జనంలో ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటూ నిత్యం ఉన్నారు అన్నది ఇక్కడ అర్థం అవుతోంది. జగన్ జైలులో ఉన్నా బయట ఉన్నా ఆయన గురించిన మ్యాటర్ తో వీడియో కంటెంట్ తో నిత్యం జనంలో ఉండేలా చేశారు విజయమ్మ,షర్మిలమ్మ. జగన్ ఏ డ్రెస్ వేశారు, ఆయన ఆ రోజు ఏమి చేశారు ఇలా అన్ని విషయాలు జనలకు చేరడం వల్లనే జగన్ తో ఒక ఎమోషనల్ బాండేజ్ ఏర్పడింది. అలా జగన్ కి సంబంధించిన వీడియో కంటెంట్ ని యువత అంతా తమ సెల్ఫ్ ఫోన్ల ద్వారా సోషల్ మీడియాలో పోస్టుల మీద పోస్టులు చేస్తూ వచ్చారు. అధికారంలో ఉన్న టీడీపీని చంద్రబాబు లోకేష్ ని సోషల్ మీడియా అంతా ట్రోల్స్ చేస్తూ ప్రభుత్వం చేసే తప్పులను ఎప్పటికపుడు ఎత్తి చూపుతూ వచ్చారు. అలా ప్రభుత్వంలో ఏ చిన్న తప్పు జరిగినా దానిని అట్టడుగు స్థాయి దాకా ప్రజల వద్దకు తీసుకుపోతూ ఒక సైన్యంగానే వైఎస్సార్ ప్రేమించే వారు అంతా చేశారు. జగన్ విషయంలో తెలుగు వారికి సెంటిమెంట్ ఎక్కువ కాబట్టి తండ్రి లేని బిడ్డ అని ఆదరించారు. ఇక రైతులు అయితే చంద్రబాబు వస్తే వానలు పడవు అని భావించి వైఎస్సార్ మీద ప్రేమతో జగన్ ని గెలిపించారు. అలా ఒకసారి జగన్ ని గెలిపిస్తే ప్రజలకు మేలు చేస్తారు అని అనుకోవడం వల్లనే భారీ మెజారిటీ ఆయనకు దక్కింది. ఇక గెలిచిన తరువాత జగన్ షర్మిల చెప్పినట్లుగా మారిపోయారు అని సగటు వైసీపీ అభిమాని సైతం అనుకునేలా ప్రవర్తించారు అంటున్నారు. జగన్ తన సొంత తల్లిని చెల్లెలుని పార్టీని క్యాడర్ ని లీడర్స్ ని ఎమ్మెల్యేలను మంత్రులను ఎవరినీ అసలు పట్టించుకోలేదు. ఇంట్లోనే క్యాంప్ ఆఫీసు పెట్టుకుని పాలన సాగించారు. అంతే కాదు ప్రతీ శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ కి అప్పు కోసం ఇండెంట్ పెట్టుకుంటే సోమవారం మంగళవారం నాటికి బిడ్డింగ్ లో అప్పు వచ్చేది. ఆ అప్పుతోనే పరిపాలన చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో బటన్ నొక్కి పంచారు. ఈ నేపథ్యంలో వ్యవస్థలను అన్నింటినీ ఆయన వదిలేశారు. దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ చాలా గొప్పది. గ్రామాలు బాగుపడాలీ అంటే పంచాయతీ రాజ్ వ్యవస్థ తోనే సాధ్యం. అలాంటి వ్యవస్థను జగన్ సర్వనాశనం చేస్తూ వాలంటీర్ వ్యవస్థను తీసుకుని వచ్చారు. అదే విధంగా ప్రతీ రెండు వేల జనాభాకు ఒక సచివాలయం పెట్టి దాదాపుగా ఏపీలో 15 వేల సచివాలయాలు ఏర్పాటు చేసారు. ఇవన్నీ అవసరానికి మించి ఏర్పాటు చేసినవే. అలా ప్రతీ సచివాలయంలో అవసరం లేకున్నా 11మంది దాకా వివిధ డిపార్ట్మెంట్ సిబ్బంది ని నియమించారు. కరోనా టైంలో ఈ వ్యవస్థ బాగానే పని చేయవచ్చు కాక కానీ దానికి ఒక యాక్షన్ ప్లాన్ అంటూ లేకుండా చేశారు. రాను రానూ జగన్ బద్ధకస్తుడిగా మారిపోయారు. బటన్ నొక్కుతూ ఆయన పాలన చేస్తూ పోయారు. ఆయన చుట్టూ ఒక సజ్జల, ఒక విజయసాయిరెడ్డి, ధనుంజయరెడ్డి ఇలా కోటరీ ఏర్పడి భజన చేస్తూ వై నాట్ 175 అన్న స్లోగన్ తో మభ్యపెట్టారు. ఇక జగన్ తానే హీరో అని కింగ్ అని భావించుకుంటూ ఎప్పటికీ బయటకు రాకుండా ఇంట్లోనే ఉంటూ గెలుపు తనదే అని అతి ధీమాకు పోయారు. తనకు ఎదురు లేదని భావించిన జగన్ అసెంబ్లీలో తన తండ్రి వయసు ఉన్న బాబుని సైతం లెక్క చేయకుండా కూర్చోమని గదమాయించడం అంతా చూసారు. ఒక దశలో జగన్ తన తండ్రి వైఎస్సార్ కంటే కూడా ఎక్కువ అని ఫీల్ అయ్యారని అంటారు. నిండు అసెంబ్లీలో తన తోటి ఎమ్మెల్యేలు మంత్రులతో చంద్రబాబుని నానా దుర్భాషలు ఆడించారు. ఆఖరుకు బాబు కుటుంబ సభ్యుల మీద కూడా అనుచితమైన వ్యాఖ్యలు చేయించారు. హిందూ సంప్రదాయంలో సైతం వాడని భాషను వాడి వైసీపీ నేతలు బాబు మీద రెచ్చిపోయారు. అలా చంద్రబాబుని ఆయన సతీమణిని దూషించారు. దాంతో చంద్రబాబు కౌరవ సభకు ఒక దండం పెట్టేశారు. తాను తిరిగి సీఎం గానే సభలోకి అడుగుపెడతాను అన్నారు. ఆయన జనంలోకి వెళ్లారు. పార్టీని పూర్తిగా పటిష్టం చేసుకున్నారు. అయితే చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో తిరగకుండా ఆంక్షలు పెట్టడమే కాదు ఆయన మీద కేసులు పెట్టి మరీ అరెస్ట్ చేశారు. ఆ సందర్భంలో చంద్రబాబు నథింగ్ అని తన ఎమ్మెల్యేలతో జగన్ చెప్పిన వీడియోలు ఈ రోజుకూ వైరల్ అవుతున్నాయి. తన మిడి మిడి జ్ఞానంతో ఏ మాత్రం సబ్జెక్ట్ లేకుండా చిన్న కేసులో బాబుని అరెస్ట్ చేయించారు. అప్పటివరకూ కాపు సామాజికవర్గానికి చెందిన నాయకుడు పవన్ కళ్యాణ్ టైం కోసం వెయిట్ చేస్తున్నారు. బాబు అరెస్ట్ తరువాత పవన్ వేగంగా పావులు కదిపారు. ఆ వెంటనే జైలులో ఉన్న చంద్రబాబుని కలసి వచ్చి టీడీపీ జనసేన పొత్తుని కన్ ఫర్మ్ చేశారు. ఆ తరువాత పవన్ కళ్యాణ్ ని నాలుగు పెళ్ళిళ్ళు అని పర్సనల్ గా టార్గెట్ చేస్తూ జగన్ దూకుడు చేశారు. అయితే మొదట్లో పవన్ పట్ల పెద్దగా స్పందించని కాపు సామాజికవర్గం ముద్రగడ పద్మనాభం హరి రామజోగయ్య వంటి వారి ద్వారా పవన్ మీద ఎటాక్ చేయించడంతో పవన్ కి అండగా అంతా ఒక్కటి అయ్యారు. ప్రపంచంలో ఉన్న కాపు సామాజిక వర్గం అంతా పవన్ వైపు మళ్ళగా కమ్మ సామాజిక వర్గం అంతా టీడీపీ వైపు మళ్ళింది. బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు ఇతర అగ్ర వర్ణాలు బీజేపీ వైపు మళ్ళారు. మాకు ఏమీ చేయని జగన్ వైపు ఎందుకు ఉండాలని రెడ్డి సామాజిక వర్గంలో నలభై శాతం టీడీపీ కూటమి వైపు మళ్ళింది. ఈలోగా ఏపీసీసీ చీఫ్ గా వచ్చిన షర్మిల జగన్ మీద భారీ స్థాయిలో ఆరోపణలు చేస్తూ ఆయన్ని టార్గెట్ చేశారు. వివేకా మర్డర్ కేసుని ముందుకు తెచ్చి ఇరకాటంలో పెట్టారు. జగన్ కి ఓటు వేయండి అని చెప్పకుండా షర్మిలకు ఓటు వేయండి అని విజయమ్మ చెప్పడంతో రాయలసీమలో పది శాతం ఓటు షేర్ కూటమి వైపు మళ్ళింది. దాంతోనే ఎవరూ ఊహించని విధంగా టీడీపీ కూటమికి 164 సీట్లు వస్తే జగన్ కి 11 సీట్లు మాత్రమే దక్కాయి. ఇందులో ఒక్క జగన్ తప్ప మిగిలిన వారు అంతా బొటా బొటీ మెజారిటీతోనే వైసీపీ తరఫున గెలిచారు. ఇంట్లో కూర్చుంటే పరిపాలన జరగదు, అప్పులు తెచ్చి డబ్బులు పంచితే అది పరిపాలన అనుకోవడం వెర్రితనం. మనిషికి వెన్నెముక మాదిరిగా పార్టీకి క్యాడర్ ఉంటుంది. అలాగే సోషల్ మీడియా వారియర్స్ ముఖ్యం. ఓటమి చెందాక ఈవీఎంల మీదకు నెట్టిటే ఏమి లాభం అంటున్నారు. ఇప్పటికైనా బహిరంగంగా వైసీపీ క్యాడర్ కి చేసిన అన్యాయాన్ని చెప్పి సోషల్ మీడియా తో పాటు క్యాడర్ ని దగ్గరకు తీసుకుంటాను గుండెలలో పెట్టుకుంటాను అని చెబితే తప్ప వైసీపీకి ఉనికి ఉండదని అంటున్నారు. ఐ ప్యాక్ టీం కాదు గెలిపించేది, ఏ పొలిటికల్ కన్సల్టెన్సీ అసలు గెలిపించలేదు వైసీపీని గెలిపించేది క్యాడర్ అన్నదే తెలుసుకోవాలి. అదే మా అధ్యయనంలో తేలింది.

# దళితుల భూ సమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం



గరుగుబిల్లి (మన్యం) : మన్యం ఏర్పాటు గరుగుబిల్లిలో శివాం దళితుల భూ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం ఏర్పాటు సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం దళితుల భూములను పరిశీలించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దళితుల భూముల వద్దకు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులకున్న అధికారాన్ని సీపీఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపీ పి.మధు నిలదీశారు. అలాగే గ్రామంలో దళితులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఎం నాయకులు పి.మధు, దడాల సుబ్బారావులు కలిసి దళితులకు చెందిన వివాదంలో ఉన్న భూములను పరిశీలించారు. గ్రామంలో జరిగిన సభలో పి.మధు మాట్లాడుతూ ఇప్పటికైనా న్యాయమైన దళితుల భూ సమస్య పరిష్కారం కావాలంటే, అమాయక జనంతో అధికారులు ఆటలాడుకోవద్దని అన్నారు. ఒకవేళ ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే దళితుల పక్షాన సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. దళితులపై దాడులు చేస్తే ప్రతిదాడులు కూడా సిద్ధమయ్యే పరిస్థితిని పోలీసు అధికారులు తేకూడదని హెచ్చరిక. ఈ సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లేందుకు లేఖను రాసి పంపిస్తానని, అలాగే స్థానిక ఎమ్మెల్యే కు లెటర్ రాసి పెడతానని పి.మధు అన్నారు. నేతలు మాట్లాడుతూ... మండలంలో శివ్వాం దళితుల భూసమస్యను అనేక సంవత్సరాలుగా పరిష్కరించకుండా ఈ ప్రక్రియ సాగదీస్తున్నదని, 1970లో శివ్వాం గ్రామ దళితులకు 22 ఎకరాలు 80 సెంట్లని ప్రభుత్వం చేసి డి పట్టాలను కూడా ఇచ్చిందని, ఆ తర్వాత భూమిని దళితులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఆ భూమిపై పెత్తందారుల కన్నుపడి తరచూ దళితులపై దాడులకు పాల్పడుతూ దురాక్రమణలకు ప్రసిద్ధి చెందింది. అమాయకులైన దళితులు సాగు చేసుకుంటున్న భూమిపై తప్పుడు సర్వే నెంబర్లతో కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి, రెవిన్యూ, పోలీస్ కంపెనీ ద్వారా దళితులను ఆ భూమి నుంచి అన్యాయంగా తొలగించారని తెలిపారు. దళితులు పట్టాదారు పుస్తకాలు, 1 బి అడంగల్‌లో ఉన్నారని, ఇంతటి న్యాయమైన హక్కు కలిగిన దళితుల పట్ల అగ్రవర్ణాలవారు దురాగతాలకు ప్రయోగిస్తున్నప్పటికీ, పోలీసు ప్రభుత్వ అగ్రవర్ణ పెత్తందార్ల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా దళితులపై తప్పుడు కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండాల సుబ్బారావు మాట్లాడుతూ %ొ% న్యాయమైన దళితుల సమస్య పరిష్కారం చేయకుండా రెవిన్యూ అధికార పెత్తందారులకు కొమ్ముకాసి దళితుల సమస్యను నీరుగార్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిని ఎట్టి పరిస్థితులలోనూ సహించేది లేదని తెలుస్తోంది. ఎచ్చర్ల మండల పరిధిలోని దళితులకు, బీసీ లకు మధ్య రాజకీయ నాయకుల అండ దండలతో భూమి కోసం తగాదాలు జరిగాయి. అయితే సిపిఎం బాధితుల తరుపున పోరాడి సమస్యను పరిష్కరించే దిశగా పోరాడడానికి. శివాం దళితులపై దాడి జరిపినవారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని తెలిపారు. సిపిఎం ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ %ొ% ఇంతటి న్యాయమైన భూసమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ నాయకులు సామాన్య పేదలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు చేపడుతామని దళితుల భూసమస్యను దళితుల భూమిని దళితులకు అప్పగించాలని, లేకుంటే ఈ సమస్యను జిల్లా వ్యాప్త సమస్యగా పరిగణించి జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అధ్యక్షతన శివాం గ్రామం లో జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, నాయకులు వై.మన్మథరావు,

# తిరుమల కాలినడక భక్తులకు మరింత భద్రత

తిరుమల,తిరుమల శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చే భక్తుల భద్రతకు టీటీడీ మరింత ప్రాధాన్యత ఇవ్వబోతోంది. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గంలో కొండ మెట్లు ఎక్కే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. తరచూ జంతువులు రాక వల్ల కలుగుతున్న భయాందోళనలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి శ్రీపద్మావతి గెస్ట్ హౌస్‌లో ఏపీ ఫారెస్ట్ అధికారులతో పాటు టీటీడీ ఫారెస్ట్, ఇంజనీరింగ్, సెక్యూరిటీ విభాగాలతో కాలిబాట భక్తుల భద్రత, తీసుకుంటున్న చర్యలపై ఈవో శ్యామల రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ కమిటీ ప్రతిపాదనలు, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సైంటిస్ట్ టీం చేసిన ప్రతిపాదనలను ఏపీ ఫారెస్ట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఈవోకు వివరించారు. ప్రతిపాదనల్లో ఏ పనులు చేపట్టారు, ఎన్ని పురోగతిలో ఉన్నాయనే అంశాలపై కూడా ఈవో సమీక్షించారు. నడక మార్గంలో చిరుతల సంచారంపై చర్చించారు. ప్రస్తుతం ఉన్న ట్రాప్ కెమెరా లే కాకుండా చిరుతలు, ఇతర జంతువుల సంచారం తెలుసుకొనేందుకు మరిన్ని ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలిపిరి నడక మార్గంలో 7 వ మైలు నుంచి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు సంచరించే జంతువుల కదలికలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూంకు తెలిసేలా సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగు పరచాలన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఈవో శ్యామల రావు ఆదేశించారు. జంతువుల కదలికలపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు భద్రత విభాగానికి తెలియజేయడం ద్వారా భక్తులకు హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉంటుందన్నారు. నడక మార్గంలో చేపట్టాల్సిన చర్యలు, నిర్మాణ పనులపై జాయింట్ కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలపై ఆరా తీశారు. పనులు చాలా ఖర్చుతో కూడుకున్నవిగా భావించారు. తక్కువ ఖర్చుతో అయ్యే నిర్మాణాలను ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని కమిటీని కోరాలన్నారు. కాలినడక మార్గంలో ఏ సమయాల్లో భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, ఏ సమయాల్లో చిరుతలు ఈ ప్రాంతంలో తిరుగుతున్నాయన్నదానిపై అటవీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాలినడక భక్తులకు నిర్దేశిరచిన సమయాల్లోనే తిరుమల కొండకు చేరుకునేలా సమయాల్లో మార్పులు చేయాల్సిన అవసరాన్ని ఈవో దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. ఈ మేరకు అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్?కు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వీ జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, తిరుపతి డిఎఫ్ఓ సతీష్, టిటిడి సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డితో పాటు టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు, టిటిడి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి సమీక్షలో పాల్గొన్నారు.

# ఎందుకు సానుభూతి లేదు ?

హైదరాబాద్,ఇది చాలా చిన్న ప్రశ్నగా అనిపించే పెద్ద ప్రశ్న. జవాబు చెప్పడం చాలా కష్టం. కానీ అదే సమయంలో సులువు. ఇది ఆయా పార్టీలను అభిమానించే వారికి తెలుసు. అలాగే ఆయా పార్టీల తీరు తెన్నులను అధినేతల పోకడలను చూస్తున్న వారికి కూడా తెలుసు. కానీ జవాబు తెలిసినా అధినేతలకు చెప్పే వారు లేరా లేరా వారికి కూడా తెలుసు అని మౌనం వహిస్తున్నారా అన్నదే అసలు చర్చ. ఇదిలా ఉంటే ఏపీలో జగన్ దారుణంగా ఓటమి పాలు అయ్యారు. తెలంగాణలో కేసీఆర్ ఆరు నెలల క్రితం అసెంబ్లీలో ఓటమి ఎదుర్కొన్నారు. తాజాగా ఎంపీ ఎన్నికల్లో జీరో నంబర్ కి పడిపోయారు. మరి ఈ ఇద్దరు నేతలూ సామాన్యులు కాదు. ఒకనాడు కాలానికి ఎదురొడ్డి నిలిచిన నేతలు. ఇపుడు పరాజితులు. ముందుగా కేసీఆర్ గురించి తీసుకుంటే తెలంగాణా రాష్ట్రం అన్న కలను నెరవేర్చారు. అది రాదు అనుకున్న వేళ దాన్ని తెచ్చి తానేంటో చూపించారు. సకల జనుల సమ్మెని చేయించి అందరినీ తన వైపునకు తిప్పుకుని తెలంగాణ అంటే కేసీఆర్ అన్నట్లుగా మారారు. దాంతో తప్పనిసరి పరిస్థితులలో సోనియాగాంధీ తెలంగాణాను రాష్ట్రంగా ప్రకటించాల్సి వచ్చింది. అలా జాతీయ స్థాయిలో కేంద్రాన్ని కదలించి మరీ తెలంగాణాను కేసీఆర్ తీసుకుని వచ్చారు. తెలంగాణా ఉద్యమంలో అన్ని సంఘాల మద్దతు కేసీఆర్ కి లభించింది. అలా అందరి వాడుగా ఆయన ముందు వరసలో ఉన్నారు. కీర్తించబడ్డారు. అదే ఊపులో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బొటా బొటీ మెజారిటీతో గెలిచి తెలంగాణాకు మొదటి సీఎం గా కేసీఆర్ రికార్డు సృష్టించారు. ఆనాడు అర్బన్ లో గెలవకున్నా రూరల్ సెక్టార్ లో గెలిచి కేసీఆర్ అధికారాన్ని సొంతం చేసుకున్నారు. ఇక అధికారంలోకి వచ్చిన తరువాత తనదైన ముద్రతో పాలన చేశారు కేసీఆర్. అసలు తెలంగాణాలో ప్రతిపక్షాలు అన్నవి లేకుండా చేశారు. తనకు తిరుగులేనట్లుగా సీఎం పదవిని కేసీఆర్ అనుభవించారు. ఇక 2018లో జరిగిన తెలంగాణా ఎన్నికల్లో కేసీఆర్ కు చంద్రబాబు పోటీ చేయడం బాగా కలసివచ్చింది అని చెప్పాలి. అంతే కాదు కాంగ్రెస్ తో టీడీపీ పొత్తు పెట్టుకున్న తరువాత కేసీఆర్ కి సరైన ఆయుధం దొరికింది. దాంతో మళ్లీ తెలంగాణాను కాంగ్రెస్ పార్టీ ఆంధ్రాలో కలుపుతోందని కేసీఆర్ ఆనాడు ఎన్నికల స్లోగన్ అందుకున్నారు. అది భావోద్వేగాలను తెలంగాణాలో రేపింది. దాంతో కేసీఆర్ ఆ ఎన్నికల్లో బంపర్ మెజారిటీని సాధించి రెండోసారి కూడా సీఎం అయిపోయారు. అయితే పదేళ్ల పాలన తరువాత 2023లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ ఆయన పార్టీ బొక్కా బోర్లా పడ్డారు. కేవలం 37 శాతం ఓటల్తఒ 39 మంది ఎమ్మెల్యేలు మాత్రమే బీఆర్ఎస్ తరపున గెలిచారు. అదే పరాభవం అనుకుంటే 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అయితే ఒక్క ఎంపీ సీటూ బీఆర్ఎస్ కి దక్కలేదు. ఇక బీఆర్ఎస్ కి ఓటు షేర్ కేవలం 17 శాతమే లభించింది. అంటే ఆరు నెలల తేడాతో 20 శాతం ఓటింగ్ పోయింది అన్న మాట. ఇంత జరిగిన తరువాత కూడా కేసీఆర్ మీద కానీ కేటీఆర్ బీఆర్ఎస్ మీద కానీ ఎందుకు ఎందుకు సానుభూతి లేదు అంటే కేసీఆర్ ఫార్మ్ హౌజ్ కే పరిమితం కావడం ఆయన ప్రజలతో మమేకం కాకపోవడం అన్న విమర్శలు ఉన్నాయి. ఇక గద్దర్ వంటి ప్రజా గాయకులను దూరం పెట్టడం కోదండరాం లాంటి ప్రజా నాయకులను దూరం చేసుకోవడం ఇలా తెలంగాణా ఉద్యమంలో తన వెంట ఉన్న వారిని అందరినీ దూరం పెట్టి పూర్తిగా కుటుంబ పాలన చేశారు అన్న చెడ్డ పేరు తెచ్చుకున్నారు. తండ్రీ కొడుకులే బీఆర్ఎస్ అంటే అన్న అర్థం వచ్చేలా ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కూతురు, మేనల్లుడు మొత్తం కేసీఆర్ ఫ్యామిలీగానే పాలన సాగిపోయింది అన్న కామెంట్స్ వచ్చిపడ్డాయి. అదే సమయంలో ప్రజల దగ్గరకు పార్టీని తీసుకుని వెళ్ళి కేసీఆర్ పాలన మీద ఉద్యమించిన రేవన్ రెడ్డి కష్టానికి తగిన ఫలం లభించింది. కాంగ్రెస్ కి 40 శాతం ఓటు షేర్ తో 64 సీట్లు గెలించింది. ఇక రేవంత్ రెడ్డి గెలిచిన తరువాత వివిధ శాఖలను సంబంధించి శ్వేత పత్రాలను ప్రతీ రోజూ రిలీజ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలన తీరుని ప్రజల సాక్షిగా ఆయన సాధికారికంగా ఎండగట్టారు. దాంతో కేసీఆర్ పదేళ్ల పాలనలో ఏమి చేశారో ప్రజలకు పూర్తిగా అర్థం అయింది అంటున్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే వైఎస్ జగన్ వైఎస్సార్ మరణాంతరం వెలుగులోకి వచ్చారు ఓదార్పు యాత్రకు సోనియా గాంధీ అనుమతి ఇవ్వలేదని సొంతంగా పార్టీ పెట్టి జైలుకు కూడా వెళ్లారు. అలా అక్రమ ఆస్తుల కేసులో పదహారు నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. దాంతో 2014 ఎన్నికల్లో 67 అసెంబ్లీ సీట్లు వైసీపీకి సాధించి పెట్టి అధికారానికి చాలా దగ్గరగా వచ్చారు. ఇక 2019 ఎన్నికల ముందు రెండేళ్ళ పాటు పాదయాత్ర

# ఎపికి అన్నివిధాలుగా అండ దక్కాలి




అమరావతి,ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థికలోటు భర్తీ గురించి ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. సిఎం చంద్రబాబు ఇప్పుడు ఈ సమస్యలను గట్టిగానే ప్రస్తావించాల్సి ఉంటుంది. ఢిల్లీ పర్యటనలో సమస్యలను గట్టిగానే చెప్పగలగాలి. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేతకు కూడా కేంద్రం ప్రకటించడం లేదు. విశాఖ ఉక్కు కార్మికులకు భరోసా ఇవ్వలేక పోతోంది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడడంలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో ఆడుకోవడం తప్ప కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే సత్తా కూడా కానరావడం లేదు. ఇకపోతే దేశంలో అనేక అవకతవకలు సాగుతున్నాయి. ప్రజలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఉపాధి కోసం విదేశాల బాట పట్టారు. నిత్యం నరక అనుభవిస్తున్నా సమస్యలపై మోడీ చిత్తశుద్ధి ప్రకటించడం లేదు. మోడీ సొంత ఎజెండాతో పోతున్నారే తప్ప దేశం ఎజెండాను భుజాన వేసుకోవడం లేదు. ఎన్నికల్లో గెలవడం ఎలా అన్న పద్దతి పోవాలి. ఎల్ఐసి, విశాఖ ఉక్కుల ప్రైవేటీకరణలపైనా చర్చించాలి. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించే అవకావం విపక్షాలకు ఇవ్వాలి. పార్లమెంటు ప్రజల కోసం అన్న విషయం మరవరాదు. అధికారంలో ఉన్నామన్న ధీమాలో తమకు సంబంధించిన వ్యవహారంగా చూడరాదు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ధరల పెరుగుదల అందనంతగా ఉంది. విద్యుత్, సాగునీటి రంగాలు దుర్భరంగా ఉన్నాయి. వ్యవసాయ రంగం కుదేలవుతోంది. అలాగేపంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. వీటిని అధిగమించేందుకు తీసుకునే నిర్ణయాలపై పార్లమెంటులో చర్చించాలి. అప్పుడే సమగ్రమైన చర్చ ద్వారా సమస్యకు పరిష్కారం దక్కగలదు. ఈ సమస్యలపై ఈ సమావేశాల్లో ఏ మేరకు చర్చ చేస్తారన్నది ప్రజలు కూడా గమనించాలి. పాలకుల తీరును గమనించి అప్రమత్తంగా ఉండకుంటే మనకే మోసం అని గుర్తించాలి. ఈ క్రమంలో చంద్రబాబు గతానికి భిన్నంగా విభజన సమస్యలపై గట్టిగా పట్టుబట్టాలి. ఎపి ఆర్థికంగా గట్టెక్కేందుకు అవసరమైన ప్రతిపాదనలను కేందరం ముందుంచాలి. వాటిని సాకారం చేసుకునే విధంగా పోరాడాలి. మోడీ కూడా రాష్ట్రాలకు అండగా నిలవాలి. సమస్యలపై సత్వరంగా సానుకూలంగా స్పందించాలి. ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు నాయుడు తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతిలో చంద్రబాబు పర్యటన పూర్తయింది. రాజధానికి జరిగిన నష్టంపై సీఎం ఓ అంచనాకు వచ్చారు. వాటిపై శ్వేతపత్రాలు కూడా విడుదల చేశారు. ఇక త్వరలో ఏపీ బడ్జెట్ కూడా ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో అమరావతి, పోలవరంపై ఫోకస్ పెడుతూనే, మిగిలిన అంశాలకు సంబంధించి కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగానే ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబుతో పాటు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇతర మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నారు. జూలై 4న ఉదయం ప్రధాని అపాయింట్మెంట్ దొరకడంతో ఆయనను కలిసినంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు అందుబాటులో ఉన్న ఇతర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి నిధుల విషయంలో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాల్సిన అంశాలపై సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం, రాష్ట్ర విభజన హామీలు, పెండింగ్ సమస్యలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ఏయే ప్రాజెక్టులు, స్కీములు కేంద్రం నుంచి రాబట్టవచ్చో చర్చించారు. ఆంధప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని ప్రధానికి వివరించి.. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు వీలైనన్ని ఎక్కువ నిధులు సేకరించేలా ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇక పారిశ్రామిక రంగానికి రాయితీ, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించేలా కేంద్ర పెద్దలను కోరనున్నారని తెలుస్తోంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి ఢిల్లీ పర్యటన కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిలో ఆసక్తి నెలకొంది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండటం, అందులోనూ టీడీపీ ఎంపీల బలం కేంద్రానికి అవసరం ఉండటంతో ఈసారి నిధులు, ప్రయోజనాలు రాష్ట్రానికి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని చాలా మంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇది బిజెపి, సంఘ్ పరివార్ పిరికిపంద చర్య



గుజరాత్: గుజరాత్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన దాడిని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తీవ్రంగా ఖండించారు. బిజెపి, సంఘ్ పరివార్ పిరికిపందలా హింసకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. అహ్మదాబాద్‌లోని రాజీవ్ భవన్‌పై సోమవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. గుజరాత్‌కాంగ్రెస్ ఆఫీసుపై జరిగిన దాడిని పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణిస్తూ బిజెపి, సంఘ్ పరివార్‌పై తాను గతంలో చేసిన అభిప్రాయానికి తాజా చర్య మరింత బలం చేకూర్చిందని ఆయన అన్నారు.హింసను, ద్వేషాన్ని వ్యాప్తి చేసే బిజెపి మనుషులకు హిందూత్వం ప్రాథమిక సిద్ధాంతాలు కావని రాహుల్ అర్థం. వారి అబద్ధాలను స్పష్టంగా చూడగల గుజరాత్ ప్రజలు బిజెపి ప్రభుత్వానికి నిర్ణయాత్మక గుణపాఠం నేర్పుతారని ఆయన అన్నారు. గుజరాత్‌లో ఇండియా కూటమి గెలిచి తీరుతుందని తాను మరోసారి చెబుతున్నానని ఎక్స్ వేదికగా రాహుల్ ప్రకటించారు. ఇలా ఉండగా..పార్లమెంట్‌లో హిందువుల గురించి రాహుల్ గాంధరు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అహ్మదాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో బిజెపి, బజరంగ్ దళ్, విహెచ్‌పితో సంబంధం ఉన్న వ్యక్తులు రాళ్లు రువ్వారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హేమంగ్ రావల్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని రాజీవ్ గాంధీ భవన్ వెలుపల బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. రాహుల్ గాంధీ హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు ఆరోపిస్తూ బిజెపి కార్యకర్తలు రాజీవ్ గాంధీ భవన్ వెలుపల నిరసనకు దిగారు. రాళ్ల దాడి ఘటనలో ముగ్గురు పోలీసులతో సహా ఏడుగురు వ్యక్తులు గాయపడ్డారు. రాజీవ్ గాంధీ భవన్ ప్రహరీ గోడ దూకి చొరబడిన బరంగ్ దళ్ సభ్యులు రాహుల్ గాంధీ పోస్టర్లకు నల్ల రంగు పూశారు. కాగా..గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు ఈ సంఘటన దారితీసింది.

# చర్చనీయాంశంగా బీఎన్ఎస్ సెక్షన్ 69




న్యూఢిల్లీ, ఇండియన్ పీనల్ కోడ్‌కు బదులు కొత్తగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత ఒక సెక్షన్ పట్ల న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 69 ప్రకారం.. స్త్రీ, పురుషుల మధ్య సంబంధం విఫలమైనప్పుడు(బ్రేకప్‌లో) పురుషుడు వేధింపులకు అవకాశం ఉందని, పదేండ్ల పాటు జైలులో ఉండాల్సిన పరిస్థితి కూడా రావొచ్చని చెబుతున్నారు. మహిళ కనుక తన వద్ద నిజాలు దాచి లేదా పెండ్లి చేసుకుంటానని శారీరకంగా కలిసి, ఇప్పుడు మోసం చేశాడని ఫిర్యాదు చేస్తే ఈ సెక్షన్ కింద పురుషుడిపై కేసు నమోదు చేయవచ్చు. నేరం రుజువైతే పురుషుడిపై పదేండ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చు.

ఏమిటీ సెక్షన్ 69 ?

మహిళలు, పిల్లలపై నేరాల నియంత్రణకు ఉద్దేశించిన బీఎన్ఎస్‌లోని చాప్టర్ 5లో సెక్షన్ 69 ఉంది. మోసపూరిత వాగ్దానాల ద్వారా లేదా నెరవేర్చే ఉద్దేశ్యం లేనప్పటికీ పెండ్లి అని చెప్పి మహిళతో శారీరకంగా కలిస్తే పదేండ్ల జైలు శిక్ష చేసుకుంటే, జరిమానా విధించబడుతుంది ఈ సెక్షన్' చెప్తున్నది.

గతంలో ఏ శిక్ష ?

నిజాలు దాచిపెట్టి మోసం చేసి శారీరకంగా కలిశాడనే ఫిర్యాదు లేదా చర్యలు తీసుకునేందుకు ఇంతకుముందు ఐపీసీలో నిర్దిష్టమైన సెక్షన్ అంటూ ఉండేది కాదు. అయితే, 'అవాస్తవాల ద్వారా పొందిన సమ్మతి చెల్లదు' అని చెప్పే సెక్షన్ 90 కింద కేసు నమోదు చేసేవారు. ఆ తర్వాత మహిళ తనపై అత్యాచారం చేశాడనే ఫిర్యాదు చేస్తే సెక్షన్ 375 కింద అత్యాచారం కేసు కూడా నమోదు అయ్యేది.

సెక్షన్ 69పై ఎందుకు ఆందోళన ?

ఈ సెక్షన్ ద్వారా ఇద్దరి సమ్మతి లేకుండా బ్రేకప్ జరిగినప్పుడు, రిలేషన్‌షిప్ కనుక పెండ్లి వరకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పురుషుడు వేధింపులకు ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. ఇతర కారణాల వల్ల బ్రేకప్ జరిగినప్పటికీ మహిళ ఫిర్యాదు చేస్తే పురుషుడు ఈ సెక్షన్ కింద నేరారోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఫిర్యాదు చేయగానే పురుషుడిని పోలీసులు అరెస్టు చేస్తారు. నిజాలు తర్వాత విచారణలో తేల చెప్తున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌కి 'జంపింగ్' మేనియా!

హైదరాబాద్,తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి 'జంపింగ్' మేనియా పట్టింది. బీఆర్ఎస్ నుంచి ఎవర్నయినా సరే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం ఈ మేనియాకి వున్న ప్రధాన లక్షణం. బీఆర్ఎస్, బీజేపీ కలసి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయన్న అనుమానాలు ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను గానీ, ఎమ్మెల్సీలను కానీ కాంగ్రెస్‌లో చేర్చుకోవడంలో ఒక అర్థం, పర్థం ఏడిచాయి. కానీ, బీఆర్ఎస్‌లో వున్న తప్పు, తాలుని కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని మురిసిపోతున్నారు.. అదే ప్రాబ్లం!బుధవారం నాడు ఢిల్లీలో బీఆర్ఎస్ నాయకుడు కె.కేశవరావుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. అడుగుతే అడుగు వేయలేనంత వయసు తీసిపోయి వున్న కేశవరావుని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం వల్ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి గానీ, తెలంగాణ రాష్ట్రానికి గానీ ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదు. పైగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి కేశవరావు చేసినంత ద్రోహం మరే నాయకుడూ చేయలేదు. కాంగ్రెస్ పార్టీ కేశవరావుకు ఎంతో చేసింది. ఎన్నో హెూదాలు ఇచ్చింది. రాజీవ్ గాంధీ టెక్నాలజీ మిషన్ అలాంటి జాతీయ స్థాయి పదవులు ఇచ్చింది. పీసీసీ అధ్యక్షుడిని చేసింది. అయినా తనకు ఇంత చేసిన కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో వున్న సమయంలో కేశవరావు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పుడు బీఆర్ఎస్‌గా మారిన టీఆర్ఎస్ కష్టాల్లో పడగానే మళ్లీ కాంగ్రెస్ పార్టీకి వచ్చారు. ఇలాంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడం వల్ల ఏం ప్రయోజనం కలుగుతుందో వేలంవెర్రిగా చేర్చుకున్న కాంగ్రెస్ నాయకులకే తెలియాలి.కె.కేశవరావు ఏమైనా చురుకుగా పనిచేసే యువకుడా? కాదు..! పోనీ ఈయన్ని చూసి ఒక్క ఓటరైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తారా? లేదు! ఈయన తన అద్భుతమైన తెలివితేటలతో వ్యూహాలు అందిస్తారా? అవకాశం లేదు!



అంత తెలివితేటలే వుంటే, కేసీఆర్ ఎప్పుడూ ఈ పెద్దమనిషిని తన పక్కనే కూర్చోబెట్టుకునేవారు కదా.. తన తెలివితేటలేవో కేసీఆర్‌కి చెప్పి బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేలా చేసేవారు కదా? కాబట్టి.. ఆ యాంగిల్లో కూడా కేశవరావు ఉపయోగపడే వ్యక్తి కాదు. పైగా, కాంగ్రెస్ పార్టీలో కేశవరావు కంటే చురుకైనవాళ్ళు, వ్యూహాలు పన్నగలవారు చాలామంది వున్నారు. ఆ రకంగా చూసినా కేశవరావు వల్ల ప్రయోజనమేమీ లేదు. ఇన్ని మైనస్సులు వున్నవాళ్ళని పార్టీలో చేర్చుకుంటూ పోతే, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మైనస్సులోకి వెళ్ళే ప్రమాదం వుంది! అందుకే, త్వరగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తనలో పెరిగిపోతున్న 'జంపింగ్ మేనియా'కి చికిత్స తీసుకుంటే మంచిది.


# సింహం సింగిల్ అంటే కుదరదా ?

అమరావతి,సింహం సింగిల్ గా వస్తుంది అంటూ వైసీపీ నేతలు తరచూ చెబుతూ ఉంటారు. అయితే అది అన్ని వేళలా వర్కౌట్ కాదని 2024 ఎన్నికల్లో రుజువు అయిపోయింది. వైసీపీ పుట్టిన తరువాత ఎరగని ఘోరమైన పరాభవాన్ని ఎదుర్కొంది. ఇదిలా ఉంటే వైసీపీ ఉనికి ఇపుడు ప్రశ్నార్ధకంగా మారింది.వైసీపీ బేస్ రూట్ చెదిరిపోయింది అని అంటున్నారు. ఆ పార్టీని అట్టిపెట్టుకొని ఉండే బలమైన రెడ్లు రెడ్ సిగ్నల్ చూపిస్తున్నారు అలాగే ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు కాంగ్రెస్ వైపు మెల్లగా మొగ్గు చూపిస్తున్నారు. వైసీపీ మోడీ అనుకూలతతో ఉండడం కూడా వికటించేలా ఉంది.ఈ మొత్తం పరిణామాలను చూస్తే వైసీపీ మూల ధనం లాంటి ఓటు బ్యాంక్ దెబ్బ తినిపోయింది అని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన 40 శాతం ఓటింగ్ అనేది శాశ్వతం కాదని అంటున్నారు. అధికారంలో ఉంటూ ఎన్నికల్లో పోరాడింది కాబట్టి ఆ బిగ్ ఫిగర్ వచ్చిందని అంటున్నారు.దానికి తెలంగాణాలోని బీఆర్ఎస్ ని ఉదాహరణగా చూపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటూ ఎన్నికలకు వెళ్తే 37 శాతం ఓటు షేర్ దక్కింది. అదే ప్రతిపక్షంలో ఉంటూ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తే కేవలం 17 శాతమే ఓట్ షేర్ దక్కింది. అంటే ఓడిన పార్టీలో నేతలు ఉండరు, అభిమానులు కనిపించరు, ఇక జనాల ఆలోచనలు మారుతాయి. అధికారంలో ఉన్న పార్టీలు వీటిని అడ్వాంటేజ్ గా తీసుకుంటాయని అంటున్నారు.ఈ నేపథ్యంలో జగన్ పార్టీ ఇక మీదట తన వ్యూహాలను మార్చాలని అంటున్నారు. సింగిల్ అని చెప్పుకుంటూ ముందుకు పోతే మరిన్ని ఎన్నికల్లో కూడా బొక్క బోర్లా పడడం ఖాయమని అంటున్నారు. ఏపీలో ఎన్డీయే కూటమికి 56 శాతం ఓటు షేర్ ఉంది. వైసీపీకి 40 శాతం ఓటు షేర్ ఉంది అంటే మిగిలిన నాలుగు శాతం కాంగ్రెస్ ఇతర పార్టీలకు ఉంది.దాంతో అధికార కూటమిని ఢీ కొట్టాలన్నా తనకు లభించిన ఓటు షేర్ ని మునిగిపోకుండా కాపాడుకోవాలన్నా జగన్ పొత్తులకు వెళ్లడమే మంచిది అని అంటున్నారు. జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం ఉన్నా వ్యతిరేకత కూడా అంతే స్థాయిలో ఉంది. దాంతో యాంటీ మోడీ ప్రభావం అంతకంతకూ పెరిగి అది 2029 నాటికి దేశమంతా పరచుకుంటుందని ఒక విశ్లేషణ ఉంది.ఆ పార్టీతో అధికారంలో ఉన్న వారు పొత్తులు కుదుర్చుకున్న వారు అయిదేళ్ళ పాటు అధికారం అనుభవించిన తరువాత మునిగినా తప్పు లేదు. కానీ విపక్షంలో ఉంటూ మోడీకి వ్యతిరేకంగా సరైన స్టాండ్ తీసుకోకుండా ఉంటే వైసీపీ కూడా మునగడం ఖాయమని



అంటున్నారు.జాతీయ స్థాయిలో చూసినా ఏపీలో చూసినా వైసీపీ ఒక రాజకీయ విధానం లేకుండా పోతోంది అని అంటున్నారు. కేంద్రంలో ఏపీలో ఎన్డీయే ఉన్నపుడు దానికి ఎదురు నిలిచి పోరాడాలంటే ఎన్డీయే వ్యతిరేక శక్తులను కలుపుకుని పోవాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు.వామపక్షాలను ముందుగా దగ్గరకు తీసుకుంటే ఆ తరువాత పరిణామాల క్రమంలో జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ తోనూ మైత్రి హస్తం అందించడం ద్వారా ఏపీలో వైసీపీ కుదురుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని అంటున్నారు. అదే సమయంలో అయిదేళ్ల పాటు ప్రజా పక్షాన నిలిచి పోరాడాలన్న కావాల్సినంత రాజకీయ నైతిక మద్దతు కూడా ఆయా పార్టీల నుంచి దక్కుతుంది అని అంటున్నారు.సింగిల్ గా పార్టీ ఇన్నాళ్ళూ పోరాడింది. రాజకీయాలు ఎపుడూ ఒకే విధంగా ఉండవు.ఏపీలో రాజకీయం ట్రయాంగిల్ దిశగా సాగేలా ఉంది. అడ్వాంటేజ్ ని జనసేన తీసుకోకుండా ఉండాలన్నా అలాగే కాంగ్రెస్ మొత్తం కబలించకుండా ఉండాలన్న వైసీపీ రాజకీయ తెలివిడితో వ్యూహరచన చేయాల్సి ఉందని అంటున్నారు.కేవలం జగన్ ఒక్కరే సరిపోరు, ఆయన ఇమేజ్ కూడా సరిపోదు అని తాజా ఎన్నికలు రుజువు చేసినందువల్ల ఇక మీదట పటిష్టమైన వ్యూహాలతో రాజకీయ మిత్రులతో కలసి వస్తేనే మరింత కాలం వైసీపీకి రాజకీయ మనుగడ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంలో ఏ మాత్రం తేడా చేసినా వైసీపీ రాజకీయ బలం క్షీణించడం మొదలవుతుందని ఆ మీదట ఎవరూ కాపాడలేని స్థితిలోకి వెళ్ళినా వెళ్లవచ్చు అని అంటున్నారు.

# ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా



హైదరాబాద్,రాష్ట్రంలో ఉద్యోగుల సాధారణ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనితో అన్ని విభాగాలలో సందడి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ బుధవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు వివిధ శాఖల ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేశారు. జులై 5(గురువారం) నుంచి 20 వరకు ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల భర్తీకి ఏర్పాట్లు చేస్తున్నారు. 2024 జూన్ 30 నాటికి నాలుగేళ్ల పాటు ఒకే చోట ఉద్యోగుల బదిలీ తప్పనిసరి అని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిర్దేశిత తేదీ నాటికి రెండేళ్లు దాటని వారిని బదిలీ చేయకూడదని ప్రకటించారు.2025 జూన్ 30లోగా పదవీ విరమణ చేసే వారిని బదిలీ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. జులై 5 నుంచి 8 వరకు ఖాళీలు బదిలీ, ఉద్యోగుల వివరాలు వెల్లడయ్యాయి. జులై 9 నుంచి 12 వరకు ఉద్యోగుల నుంచి అప్షన్లు స్వీకరించబడతాయి. జులై 13 నుంచి 18 వరకు ఉద్యోగుల బదిలీల పరిశీలన జరగడం ప్రారంభించింది. జులై 19, 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేయాల్సిన ప్రభుత్వం. జులై 21వ తేదీ నుంచి మళ్లీ ఉద్యోగుల బదిలీలపై నిషేధం వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

ఈ కేటగిరీ ఉద్యోగులకు బదిలీల్లో తొలి

ఉద్యోగ దంపతులకు 70 శాతం అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్న ఉద్యోగులకు,వితంతువులకు బదిలీల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. మానసిక స్థితి సరిగాలేని పిల్లల ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్న ప్రదేశానికి బదిలీ ఇవ్వాలి. అలాగే, ఉద్యోగికి కానీ, భార్య లేదా భర్త, లేదా పిల్లలు, తల్లిదండ్రులకు క్యాన్సర్ న్యూరోసర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, ఓపెన్ హార్ట్ సర్జరీ, బోన్ టిబి వంటి అనారోగ్య సమస్యలు ఉంటే ఆ జబ్బులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న ప్రదేశానికి బదిలీ ఇవ్వాలి.

## తోటి ఉద్యోగిపై మృగాళ్ల దాడి

హైదరాబాద్,మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా.. పోలీసులు కఠిన చర్యలు చేపట్టినా.. దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. తాజాగా మియాపూర్‌లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఉప్పల్‌లో నివాసం ఉంటూ.. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తోంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారు. సైట్‌కు వెళ్లిన తర్వాత అక్కడ సంగారెడ్డి, జనార్దన్.. యువతిపై అత్యాచారానికి యత్నించారు. వారి బారి నుంచి తప్పించుకున్న యువతి, ఉ

# మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

ఖమ్మం,కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని అటవీపర్యావరణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి వన మహోత్సవ కార్యక్రమంలో కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు.

భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవుల నుండి కోతులు ఊర్లలోకి రాకుండా ఫారెస్ట్ అధికారులు చూసుకోవాలన్నారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు. సత్తుపల్లి అదర్శవంతగా ఉండాలన్నారు. కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వృక్షాలను పెంచి,కాలుష్య నివారణ చెపడతాని కొరుకుంటున్నామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అనేక స్వచ్ఛంద పనుల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు భాగం అవుతున్నారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com